***RELEASED FROM***
***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

**విజయవాడ,**

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **తేది : 17 మే, 2020.**

## విజయవాడలో బెంగాలీ వలస కార్మికులపై పోలీసు లాఠీ ఛార్జీకి ఖండన
## వలస కూలీలకు మద్దతు తెలిపిన సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు, తదితరుల అరెస్టుకు ఖండన

విజయవాడ నగరంలో వందలాదిగా ఉన్న బెంగాలీ వలస కూలీలను స్వగ్రామాలకు పంపుతామని హామీ ఇచ్చి ప్రభుత్వం, అధికార యంత్రాంగం మాట తప్పింది. దీంతో కార్మికులు ఆందోళనకు దిగారు. పోలీసులు వారి రూముల్లోకి వెళ్ళి మరీ లాఠిఛార్జి చేసి అనేకమందిని గాయపర్చారు. పోలీసుల సమక్షంలో స్థానిక వైసిపి కార్యకర్తలు బెంగాలీ కార్మికులపై దాడిచేసి వలస కూలీలను గాయపర్చారు. వారి ఆందోళనకు మద్దతు తెలపడానికి వెళ్ళిన సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు, నగర నేతలు బోజెడ్ల నాగేశ్వరరావు, యు.వి.రామరాజు, సిఐటియు నేత మీరావలిలను పోలీసులు అరెస్టు చేసి తోట్ల వల్లూరు పోలీస్ స్టేషన్‌కి తరలించారు. సిపిఐ(యం) నేత బాబూరావు అరెస్టుకు పోలీసులు తీవ్ర ప్రయత్నం చేశారు. సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి మధు, తదితరుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాము. తక్షణమే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. వలస కూలీలను తక్షణమే వారి స్వస్థలాలకు పంపాలని కోరుతున్నాము. లాఠీ చార్జీ చేసిన పోలీసులపైన, దాడిచేసిన వైసిపి కార్యకర్తలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

వలస కార్మికులను వారి స్వస్థలాలకు పంపుతామని ప్రభుత్వం ప్రకటనలు చేసినా ఇటీవల మంగళగిరి, తాడేపల్లి, ఈరోజు విజయవాడలోని పటమట ప్రాంతాలలో పోలీసులు లాఠీ ఛార్జీలు చేయడం గర్హనీయం. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వలస కార్మికులను వారి వారి స్వస్థలాలకు పంపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

| | | |
|---|---|---|
| **(కె.రామకృష్ణ)**<br>సిపిఐ | **(వై.వెంకటేశ్వరరావు)**<br>సిపిఐ(యం) | సం/-<br>**(వై.సాంబశివరావు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| **(జాస్తి కిషోర్‌బాబు)**<br>సిపిఐ(యంఎల్) | **(కాటం నాగభూషణం)**<br>యంసిపిఐ(యు) | సం/-<br>**(బి.బంగార్‌రావ్)**<br>సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| సం/-<br>**(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **(బి.ఎస్. అమర్‌నాథ్)**<br>యస్‌యుసిఐ(సి) | **(పి.వి.సుందరరామరాజు)**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **(జానకి రాములు)**<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |